బాన్సువాడ మండలం పోచారం తండాలో హోలీ సంబురాల్లో పాల్గొన్న గ్రామస్తులు

రాంపూర్ తండాలో హోలీ సంబురాల్లో పాల్గొన్న గ్రామపెద్దలు

బీబీపేట మండల కేంద్రంలో రంగులు చల్లుకుంటున్న యువకులు

ఘనంగా హోలీ సంబురాలు

జిల్లాలోని పలు గ్రామాల్లో శనివారం రాత్రి కామదహనం నిర్వహించగా.. ఆదివారం రంగుల పండుగను జరుపుకొన్నారు. చిన్నాపెద్ద, ఆడామగా తేడా లేకుండా అందరూ వేడుకల్లో పాల్గొన్నారు. ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ సరదాగా గడిపారు. డీజే చప్పుళ్లు పెట్టుకొని డ్యాన్సులు చేశారు. ఒకరికొకరు హోలీ శుభాకాంక్షలు తెలుపుకొన్నారు. మరికొన్ని గ్రామాల్లో ఆదివారం రాత్రి కామదహనం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో సోమవారం హోలీ పండుగను జరుపుకోనున్నారు.

-నమస్తే తెలంగాణ యంత్రాంగం, మార్చి24

లెంగీ వేడుకలు..

గాంధారి, మార్చి 24: గిరిజన సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీకైన లెంగీ వేడుకను గాంధారిలో ఆదివారం గిరిజనులు ఘనంగా జరుపుకొన్నారు. సేవాలాల్ ఆలయ ప్రాంగణంలో బంజారా సేవా సంఘం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలను నిర్వహించగా.. మండలంలోని అన్ని గ్రామాల నుంచి గిరిజనులు తరలివచ్చారు. సంప్రదాయ పాటలను పాడుతూ నృత్యం చేశారు. అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటుచేశారు. ఉత్సవాల్లో జడ్పీటీసీ శంకర్‌నాయక్, ఎంపీపీ రాధాబలరాం, గిరిజన నాయకులు మోతీరాం, సకారాం, గబ్బర్‌సింగ్, రవికుమార్, ప్రేమ్‌సింగ్, లక్ష్మణ్‌రాథోడ్, ప్రేమ్‌దాస్, పరశురాం, సురేందర్, దేవీసింగ్, జైత్రాం తదితరులు పాల్గొన్నారు.

లెంగీ సంబురాల్లో భాగంగా గాంధారిలో నృత్యం చేస్తున్న గిరిజనులు

బీర్కూర్ మండలం బరంగేడ్గి గ్రామంలో ఉట్టి కొడుతున్న చిన్నారులు

బుర్గుల్‌లో హోలీ వేడుకల్లో చిన్నారులు

పిట్లంలో..

అచ్చంపేటలో గుండు రాయిని పైకి లేపుతున్న యువకుడు

బరంగేడ్గిలో..

దోమకొండ మండలకేంద్రంలో..

బ్రాహ్మణపల్లిలో..

డోంగ్లీలో..

రేపు బీఆర్ఎస్ విస్తృతస్థాయి సమావేశం

బాన్సువాడ, మార్చి 24 : బీఆర్ఎస్ బాన్సువాడ అసెంబ్లీ నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశాన్ని బీర్కూర్ చౌరస్తాలోని ఎస్ఎంబీ ఫంక్షన్ హాల్‌లో మంగళవారం నిర్వహించనున్నట్లు మాజీ స్పీకర్, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర నాయకుడు, సొసైటీ అధ్యక్షుడు పోచారం భాస్కర్‌రెడ్డి ఆదివారం ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. సమావేశానికి జహీరాబాద్ ఎంపీ అభ్యర్థి గాలి అనిల్‌కుమార్ హాజరవుతారని పేర్కొన్నారు. పార్టీకి చెందిన అన్ని విభాగాల కమిటీల బాధ్యులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు హాజరుకావాలని వారు సూచించారు.

నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్

మెమో పోయినది

★సి.హెచ్.అశ్విన్‌రెడ్డి తండ్రి సి.హెచ్.బుచ్చిరెడ్డి, ఇ.నెం.1-102/1, గ్రా॥ అక్కాపూర్, మం॥ మాచారెడ్డి, జి॥కామారెడ్డి నా యొక్క ఒరిజినల్ 10వ తరగతి మెమో తేది:10-03-2024న అక్కాపూర్ నుండి మాచారెడ్డి 'X' రోడ్ బైక్ పై వెళ్ళేటప్పుడు పోయినది. దొరికినవారు సంప్రదించగలరు. సెల్: 8341231425

NTZ-324671

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

కొనసాగుతున్న బురుజుల కూల్చివేత

మద్నూర్, మార్చి 24: మండలకేంద్రంలో ప్రమాదకరంగా మారిన బురుజుల కూల్చివేత పనులు రెండో రోజు ఆదివారం కొనసాగాయి. మద్నూర్‌లోని మూడు బురుజులకుగాను మొదటి రోజు శనివారం ఒక బురుజును కూల్చివేశారు. కూల్చివేత పనులను మద్నూర్ పంచాయతీ ప్రత్యేకాధికారి డాక్టర్ విజయ్‌కుమార్, కార్యదర్శి సందీప్‌కుమార్, సిబ్బంది చంద్రకాంత్, హైమద్ పర్యవేక్షిస్తున్నారు. కూల్చివేత సమయంలో ఎలాంటి ప్రమాదాలు జరుగకుండా తగిన చర్యలు తీసుకుంటున్నారు. మట్టి అవసరం ఉన్నవారు ట్రాక్టర్‌కు రూ.రెండు వందల చొప్పున గ్రామ పంచాయతీకి చెల్లించి తీసుకెళ్లాలని సూచించారు.

బురుజులను కూల్చివేస్తున్న పొక్లెయిన్

చుక్కాపూర్‌లో భక్తుల సందడి

మాచారెడ్డి, మార్చి 24 : మండలంలోని చుక్కాపూర్ అటవీ ప్రాంతంలో కొలువై ఉన్న శ్రీలక్ష్మీనృసింహస్వామి ఆలయానికి భక్తులు ఆదివారం అధిక సంఖ్యలో తరలివచ్చి ప్రత్యేక పూజలు చేశారు. జిల్లా నలుమూలలతోపాటు ఇతర జిల్లాల నుంచి భక్తులు వచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. ఒడిబియ్యం, పట్టెనామాలు, కోరమీసాలు, కండ్లు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. పలువురు నూతన వాహనాలకు ప్రత్యేక పూజలు చేయించారు. భక్తులకు ఇబ్బందులు కలుగకుండా ఆలయ సిబ్బంది ఏర్పాట్లు చేశారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి దుర్మరణం

పెద్దకొడప్‌గల్, మార్చి 24: రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతిచెందగా, మరొకరికి తీవ్ర గాయాలైన ఘటన మండలంలో చోటుచేసుకున్నది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బిచ్కుందకు చెందిన సింగీతం చేతన్ కొనుగోలు చేసిన కారులో స్నేహితుడు సుధీర్(40)తో కలిసి బయల్దేరారు. పెద్దకొడప్‌గల్ మండలంలోని చిన్న తక్కడ్‌పల్లి చౌరస్తా సమీపంలో 161నంబర్ జాతీయ రహదారిపై ఉన్న సూచిక బోర్డుకు కారు ఢీకొని పక్కనే ఉన్న గుంతలో పడిపోయింది. ఇద్దరికీ గాయాలు కాగా.. పోలీసులు, స్థానికులు వారిని బాన్సువాడ ప్రభుత్వ దవాఖానకు తరలించారు. సుధీర్ దవాఖానలో మరణించినట్లు ఎస్సై కోనారెడ్డి తెలిపారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వివరించారు.

సుధీర్(ఫైల్)

పాదయాత్ర అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను అందజేస్తున్న మాధవానంద సరస్వతీ స్వామిజీ

సామూహిక మహాపాదయాత్ర

నిజాంసాగర్, మార్చి 24: శ్రీ అఖిలభారత హనుమాన్ దీక్ష సేవా సమితి వారి ఆధ్వర్యంలో సామూహిక మహాపాదయాత్రను హనుమాన్ దీక్ష పీఠాధిపతి దుర్గాప్రసాద్ స్వామి మంగళ శాసనాలతో ఆదివారం నిర్వహించారు. జుక్కల్ మండలంలోని కేమ్రాజ్‌కల్లాలి హనుమాన్ మందిరం నుంచి ఉదయం ప్రారంభమైన మహాపాదయాత్ర సాయంత్రం మద్నూర్ మండలంలోని మిర్జాపూర్ హనుమాన్ ఆలయానికి చేరుకున్నది. ఈ సందర్భంగా మాధవానంద సరస్వతీ ప్రవచనాలు బోధించారు. అనంతరం పాద పూజ నిర్వహించిన అనంతరం తీర్థప్రసాదాలు అందజేశారు. కులకర్ణి రమేశ్ దేశాయ్ సౌజన్యంతో అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో జ్ఞానేశ్వర్ గురుస్వామి, గణేశ్‌రావు దేశాయ్, అంజనాద్రి ఆలయ ధర్మకర్త కిషోర్‌కుమార్, భక్తులు పాల్గొన్నారు.

మల్లూర్‌లో సప్తాహం

నిజాంసాగర్, మార్చి 24: మండలంలోని మల్లూర్ గ్రామంలో ఈనెల 21న ప్రారంభమైన అఖండ హరినామ సప్తాహం కొనసాగుతున్నది. నాలుగో రోజు ఆదివారం కార్యక్రమంలో భాగంగా దోండిబా మహరాజ్ ప్రవచనాలు కొనసాగాయి. ఈనెల 25న కామప్ప మహరాజ్(బరంగెడ్గి), 26న వామన్‌రావు మహరాజ్(కమలాపూర్), 27న పోచయ్య మహరాజ్(రాంపూర్), 28న వెంకట్‌రావుదేశాయి మహరాజ్(దెగుల్‌వాడీ) ప్రవచనాలు ఉంటాయని నిర్వాహకులు తెలిపారు. ఉదయం 10 నుంచి 12 గంటల వరకు గాథ భజన, సాయంత్రం 4 నుంచి 6 గంటల వరకు ప్రవచనం, సాయంత్రం 6 నుంచి 7 గంటల వరకు హరిపాఠ్, రాత్రి 9నుంచి 11 గంటల వరకు హరి కీర్తన, రాత్రి 12 నుంచి వేకువజామున 4 గంటల వరకు హరి జాగరణ, ఉదయం నాలుగు నుంచి ఆరు గంటల వరకు కాకడ హారతి ఉంటాయని తెలిపారు.

నూతన కమిటీ సభ్యులు

2 బీహెచ్‌కే కాలనీ నూతన కమిటీ ఎన్నిక

బాన్సువాడ, మార్చి 24: పట్టణంలోని 2 బీహెచ్‌కే కాలనీ నూతన కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా సుదర్శన్‌గౌడ్, ఉపాధ్యక్షులుగా ఎడ్ల మహేశ్‌కుమార్, సామల రఘు, సిరాజ్, ప్రధాన కార్యదర్శిగా బుర్రి సుదర్శన్‌రెడ్డి, కోశాధికారిగా ఏశాల బాలరాజు, ఉప కోశాధికారులుగా దడిగె లక్ష్మాగౌడ్, గూడెం భూషణం, సలహాదారులుగా ఎడ్ల గంగారాం, భైరాపూర్ సాయాగౌడ్, కిషన్‌ను ఎన్నుకున్నారు. కాలనీ అభివృద్ధికి కృషి చేస్తామని ఈ సందర్భంగా వారు తెలిపారు.

వాహనాలను తనిఖీ చేస్తున్న పోలీసులు

వాహనాల తనిఖీ

పిట్లం, మార్చి 24: మద్యం సేవించి వాహనాలు నడుపొద్దని ఎస్సై నీరేశ్ వాహనదారులకు సూచించారు. పిట్లం – బాన్సువాడ ప్రధాన రహదారిపై పోలీసులు ఆదివారం వాహనాల తనిఖీ నిర్వహించారు. వాహనానికి సంబంధించిన అన్ని ధ్రువీకరణ పత్రాలు వెంట ఉంచుకోవాలని సూచించారు. సరైన పత్రాలు లేని వారికి జరిమానా విధించారు.

ఇసుక తరలిస్తున్న వాహనాల పట్టివేత

మద్నూర్, మార్చి24 : అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు వాహనాలను పట్టుకున్నట్లు ఎస్సై శ్రీకాంత్ ఆదివారం తెలిపారు. ట్రాక్టర్, బొలెరో వాహనాల్లో ప్రభుత్వ అనుమతి లేకుండానే ఇసుకను తరలిస్తుండడంతో మద్నూర్ శివారులోని బ్రిడ్జి వద్ద పట్టుకున్నామని ఎస్సై తెలిపారు. ఈమేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నామని ఆయన వివరించారు.

మనస్తాపంతో యువకుడి ఆత్మహత్య

గాంధారి, మార్చి 24: మనస్తాపంతో యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన గాంధారిలో ఆదివారం చోటుచేసుకున్నది. ఎస్సై ఆంజనేయులు తెలిపిన ప్రకారం.. ఇంద్రనగర్ కాలనీకి చెందిన ప్రశాంత్(35) తాగుడుకు బానిసై కుటుంబాన్ని పట్టించుకోకుండా తిరిగేవాడు. కుటుంబ విషయాల్లో మనస్తాపానికి గురై తెల్లవారుజామున గ్రామ సమీపంలోని చెట్టుకు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. అతడికి భార్య, ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. భార్య సవిత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

ప్రశాంత్ (ఫైల్)